ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 26 మార్చి, 2025 | పేజీలు : 06





వివరాలు మెయిన్‌లో

## 28న ఎఐటియుసి చలో ఢిల్లీ



## ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో జీవించాలి

### ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియంలో ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకాంక్షించారు. రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ లు పాల్గొని మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని,రంజాన్ పండుగ సందర్భంగా ఈ సంవత్సరమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్‌పి రమేష్,డి ఎస్‌పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్ష్మి నారాయణ,సిఐ లు,ఆర్.ఐలు ఎస్.ఐలు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం,హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలను ఎంతో కఠినంగా నిర్వహిస్తారని చెప్పారు. ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. హిందూ ముస్లింలు ఐక్యమత్యంతో కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవరావు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు అంజద్ అలీ, చకిలం రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్, తాహేర్, రఫి, చింతమళ్ళ రమేష్, జీడి భిక్షం, పోలగాని బాలు, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, కరిముల్లా, రుద్రంగి రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పల్లా రంగారెడ్డి ఎన్నిక



**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్లగొండ జిల్లా రైతు సంఘం మహాసభలో చింతపల్లి మండలంలో జిల్లా నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా దేవరకొండ మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లా రంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి రైతులకు ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేసేలా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. సబ్సిడీ పై రైతాంగానికి వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల దేవరకొండ నియోజకవర్గ రైతు సంఘం నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.

## ఫాస్టెస్ట్ చెస్‌మేట్‌లో కార్తికేయ నోబుల్ వరల్డ్ రికార్డ్ సాధించడం గర్వకారణం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫాస్టెస్ట్ చెస్‌మేట్‌లో నోబుల్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డ్‌ గుండా కార్తికేయ సాధించడం తెలంగాణకే గాక మిర్యాలగూడకు గర్వకారణమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్తికేయ, తల్లిదండ్రులు మహేష్, చంద్రకళ, కోచ్ మాశెట్టి దివ్యశ్రీలను అభినందించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తికేయ మేధో వికాసానికి పదును పెడుతూ ప్రపంచ రికార్డును నెలకొల్పడం సంతోషకరమని, మున్ముందు ప్రపంచస్థాయి గ్రాండ్ మాస్టర్‌గా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్, మహబూబ్‌అలీ, బెజ్జం సాయి, జర్నలిస్టులు ఖాజా హమీదొద్దీన్, ఎండి.అస్లాం, ప్రభా వెంకన్న, అయూబ్, మంద సైదులు, రాంప్రసాద్, మనోజ్, వేణురెడ్డి, నక్క శ్రీనివాస్, జయరాజ్,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడ్డగూడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణని ఆదేశించారు. అనంతరం అడ్డగూడూరు రైతు వేదిక పక్కన ఉన్న 48వ సర్వే నెంబర్లు ఉన్న 16 గుంటల భూమిని తహసీల్దార్ కార్యాలయ ఏర్పాటు చేసేందుకు కావాల్సిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 27న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మినీ జాబ్ మేళా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు ఈనెల 27న ఉదయం 1030 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము, ఐ టి ఐ క్యాంపస్, నల్లగొండలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు నల్లగొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీమతి ఎన్. పద్మ తెలిపారు.ఇట్టి జాబ్ మేళాలో ఎంపిక కాబడిన వారు నల్లగొండ, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయవలసి వుంటుంది, వారికీ నెల జీతం నెలకు రూ.10వేలు నుండి 25వేలు వరకు ఉంటుంది. అన్నారు. 18 35 సంవత్సరాల వయసు గల వారు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయో డేటా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయం, ఐటిఐ క్యాంప స్, నల్లగొండకు హాజరు కావాలన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 7893420435 సంప్రదించాలన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఆయన వెంట తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ సఫియోద్దీన్ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదాద్రి జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో రేషన్ డీలర్ల గురించి మాట్లాడినందుకు ఐలయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్, జిల్లా అధ్యక్షులు మన్య యాదగిరి, మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ పాల్గొన్నారు.

## వివోఏల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** గ్రామ సంఘం సహాయకుల (వివోఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వివోఏలను ఆత్మకూర్ (యం) పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో వివోఏల సంఘం నాయకులు వేముల నర్సింహ్మా, మొలుగురి శిరీష, తవిటి స్వప్న, పాశం శ్యామలలు ఉన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన దీప్తి నర్సింగ్ విద్యార్థినులకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్టా శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధిని పురస్కరించుకొని జిల్లా టీబీ కంట్రోల్ సొసైటీ రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్లగొండ వారు సంయుక్తంగా నిర్వహించిన క్షయ నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు జిల్లా టీవీ కంట్రోల్ సొసైటీ గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నర్సింగ్ విద్యార్థినీలు ప్రథమ బహుమతిని గెలుపొందారు.బహుమతులను అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించి వ్యాధిగ్రస్తులకు తగిన మందులను అందజేయడం జరుగుతుంది తెలిపారు. బహుమతులు గెలుపొందిన వారిలో శ్రీజ మల్లీశ్వరి ప్రసన్న మొదటి బహుమతిని గెలుపొందగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కొండేటి మల్లయ్య, ప్రిన్సిపాల్ జయకుమారి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు చదువుతో పాటు సోషల్ యాక్టివిటీస్ లో పాల్గొని వారి యొక్క ప్రతిభను నిరూపించుకొని ప్రతి ఒక్క కార్యక్రమాలలో పాల్గొని కాలేజీ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. బహుమతులు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో వీధిలైట్ల ఏర్పాటు



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని జమాస్తాన్ పెల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 28 వీధిలైట్లను మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు గ్రామాలలో వీధిలేట్లను ఏర్పాటు చేయలేదని, అందుకు నిదులు కేటాయించకపోవడంతో గ్రామాలన్ని అందకారంలో మునిగాయన్నారు. రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురైయ్యే వారన్నారు. మా గ్రామానికి వీధిలైట్లు ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాజుల స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ ముంత యాదగిరి, నాయకులు జాజుల శంకర్, అందుగుల భాస్కర్, అందుగుల మారయ్య, తుపాకి పార్వతమ్మ, ముంత గణేష్, పంతంగి వెంకటయ్య, మంగదుడ్ల నర్సింహ్మా, జాజుల రవి, పగిళ్ల లింగస్వామి, శేఖర్, ముంత లక్ష్మయ్య, జాజుల మారయ్య, ముంత లింగస్వామి, పంతంగి యల్లయ్య, ముంత మారేష్ పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్, లంబాడాల కళాకృతులు ఉంచకపోవడం లంబాడి జాతిని అవమానించడమే

**ప్రజాపక్షం/దేవరకొండ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభాన్ని అడ్డుకుంటాం అని లంబాడి ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందునాయక్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ సేవాలాల్ బంజారా సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ట్రైబల్ మ్యూజియంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని, లంబాడిల జీవనశైలిని ప్రతిబింబించే విధంగా, వారు వాడే గృహోపకరణాలు, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కళాకృతులను ఉంచకపోవడం లంబాడి జాతిని అవమానించడమేనని, అన్ని గిరిజన తెగల కళాకృతులను మ్యూజియంలో ఏర్పాటు చేసి కేవలం లంబాడీల సంసృతి సంప్రదాయాలకు సంబంధించిన కళాకృతులను మ్యూజియంలో పెట్టకపోవడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగి ఉన్న లంబాడీల చరిత్రను భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించబోతున్న ట్రై బల్ మ్యూజియంలో వెంటనే ఏర్పాటు చేయాలని లే ని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సమాధానం చెప్పాలని లే ని పక్షంలో శ్రీరామ నవమి రోజు సిఎం ప్రారంభించే మ్యూజియం వేడుకలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నాగమణి రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళా కాంగ్రెస్ ను పటిష్ట పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని మహిళ కాంగ్రెస్ నూతన రాష్ట్ర కార్యదర్శి కందిమల్ల నాగమణి రెడ్డి పేర్కొన్నారు. మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ఆధారంగా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ను పటిష్ట పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తన నియామకానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిడ్డి వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావుకు,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల సుకన్య ,దుబ్బ రూపకు కృతజ్ఞతలు తెలిపారు.



## మర్రిగూడ సిపిఐ నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలంలో మర్రిగూడ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కల్లేపల్లి మహేందర్, మండల కార్యదర్శి మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోరేటి రాములు మండల కార్యవర్గ సభ్యులు రాగిరి బాలకిషన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు బోడ నరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బోదాసు స్వామి, సహాయ కార్యదర్శి నాతకాని యాదయ్య, గడ్డం లక్ష్మ య్య, కార్యవర్గం గడ్డం బిక్షపతి, గడ్డం యాదమ్మ, సర్వపిల్లి లక్ష్మి, కుడుదుల లక్ష్మి, నాతకాని కిష్టమ్మ, బోడ విజయ, గడ్డం లక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పూర్ణచందర్ రాజు ఎన్నిక

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భువనగిరి ఎస్‌వి హోటల్‌లో జరిగిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు పి.నరసింహారావు ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్ సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా వారి కుమారులతో తల్లిదండ్రులకు పోషణ ఇబ్బంది అవుతుందని వాటి పరిష్కారానికి మా సంఘం కృషి చేస్తుందని చట్టానికి లోబడి అధికారులకు విన్నవించి పరిష్కారం వైపు అడుగులు వేస్తామని తెల్పారు. సీనియర్ సిటిజన్స్‌ను సమాజం గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ మండలంలోని దండంపల్లి ఎస్‌ఎల్ బిసి కెనాల్‌లో ఈతకు వెళ్లి గల్లంతయి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్‌ఐ సైదా బాబు సంఘటన స్థలానికి చేరుకొని రెస్క్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఉదయం సముద్రం దండంపల్లి ఎస్‌ఎల్ బిసి కెనాల్ కు ఎన్‌జి కళాశాల విద్యార్థులు ఆరుగురు ఈతకు వెళ్లారని అందులో బీకాం విద్యార్థి ఉదయ్ కుమార్ గల్లంతయినట్టు పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రెస్క్యూ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గల్లంతైన విద్యార్థిని రెస్క్యూ చేసి మృతదేహాన్ని వెలికి తీశారనిపూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వెల్లడించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/మునుగోడు:** మండల భవన నిర్మాణ కార్మిక సంఘ ము (ఏఐటియూసి) నూతన కమిటీని సోమవారం జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా చాపల శ్రీను పందుల పెద్ద నరసింహ,ఆర్గనైజర్ సెక్రెటరీగా బెల్లం శివయ్య,అధ్యక్షులుగా పందుల చిన్న నరసింహ కార్యదర్శిగా ఈద రాములు ఉపాధ్యక్షులుగా దేవల మాలాద్రి,దర్శనం పాండు, సహా య కార్యదర్శులు బొల్లు సైదులు,గోలి హుస్సేన్,యాసరాని వెం కన్న ,కోశాధికారిగా భీమనపల్లి స్వామిలను వారితో పాటు మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ భువన కార్మికుల హక్కులకై ఏఐటియూసికార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు.



## రంజాన్ తోఫా పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేట:** రంజాన్ పర్వదినంను పురస్కరించుకోని పట్టణంలోని పేద ముస్లింలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి, సామాజిక సేవాతత్పరులు చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు తనవంతు సహాయంగా రంజాన్ తోఫా (నిత్యావసర వస్తువులు) పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, జానకిరాములు, గౌస్ పాల్గొన్నారు.

## లక్కవరం నూతన విఒ అధ్యక్షురాలు ఎన్నిక



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో మండల మహిళ సమైఖ్య అధికారి సిసి లక్ష్మి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షురాలు ఎన్నికను మంగళవారం జరిగినట్లు తెలిపారు. కాల పరిమితి ముగిసిన వివో అధ్యక్షురాలులతో పాటు గ్రూప్ అధ్యక్షురాళ్లను మార్చాలని జిల్లా కలెక్టర్ అదేశానుసారం సంఘుబంధం సమావేశం ఏర్పాటు చేసి నూతన వివో అధ్యక్షురాలుగా కూరపాటి సుగుణను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలే రాష్టానికి పట్టుగొమ్మలు

**ప్రజాపక్షం/అనంతగిరి:** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసిన సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహాకారంతో గ్రామాలన్ని అభివృద్ధి పదంలో నడుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపల్లి వాసు, గునుకుల గోపాల్ రెడ్డి, బుర్రా పుల్లారెడ్డి, ధరావత్ కృష్ణ, బాబునాయక్, డేగ కొండయ్య, రామ, ముత్తినేని కోటేశ్వరరావు, ధారవత్ సైదులు, బలరాం, కాంతారావు పాల్గొన్నారు.



## వీర హనుమాన్ విజయయాత్రను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఏప్రిల్ 12న జిల్లా కేంద్రంలో జరిగే వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి రామానుజాచార్యులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో విశ్వహిందు పరిషత్, సూర్యాపేట జిల్లా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర చేయడం చాలా సంతోషకరమన్నారు. హనుమంతుడు బలపరాక్రమంతుడని, సీతమ్మ జాడ కనుగొనుటకు లంకను చేరి అశోకవనంలో అడ్డు వచ్చిన రాక్షసులను వధించి రావణుడిని ఢీకొనడంతో తోకకు అంటించిన నిప్పుతో లంకా దహనం చేశారని చెప్పారు. ప్రతి హిందూ బంధువు ఈ విజయ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ పసునూరి దినేష్ బాబు, శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ అర్చకులు కొత్త ఆంజనేయులు, పున్న సందీప్, బైరు విజయకృష్ణ, సోమ చంద్రశేఖర్, సాయితేజ, తండు సత్యనారాయణ, పొలగాని ఉపేందర్, వేణు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ముస్లీం సోదరులకు మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో ఉన్న మదీన మసీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈసందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్‌ను నిర్వహించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ముస్లీం మతపెద్దలు సలాం, అల్లబకాష్, గౌస్ బాయ్, నజీర్ మౌలానా, సదాక్ అలీ, జమాల్ పాషా, మోయినోద్దిన్, అజీజ్ పాషా, మాజీ వార్డు సభ్యుడు ఎలిమినేటి సాయి, గుమ్మడవెల్లి జనార్ధన్, విప్పల పల్లి జితేందర్ యాదవ్, సంగేపు మురళి, శ్రీను పాల్గొన్నారు.

## న్యాయవాది హత్యను ఖండిస్తూ విధులు బహిష్కరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హైదరాబాద్ లో జరిగిన తోటి న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యను ఖండిస్తూ మంగళవారం హుజూర్‌నగర్ కోర్టులోని న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని,వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విచక్షణారహితంగా న్యాయవాది హత్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సెషన్లో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను సీనియర్ సివిల్ జడ్జీ జిట్టా శ్యాంకుమార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,శ్రీనివాసుల రవికుమార్,వీజేకే మూర్తి,చనగాని యాదగిరి,కొట్టు సురేష్, వట్టికూటి అంజయ్య,కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం



**ప్రజాపక్షం/కోదాడ:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న బిసి ఉద్యమాలు ఐక్యం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు. మంగళవారం కోదాడ శివారులో బిసి ఉద్యమనేత ఇనుగుర్తి వెంకటరమణచారి మాతృమూర్తి చుక్కమ్మ ప్రథమ వర్ధంతి సభకు హాజరై మాట్లాడారు. ఈ సంద్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ పెంచాలని, బిసి హక్కుల సాధన సమితి గత ఐదు సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలలో మొదటి హామి 42 శాతం బిసిలకు స్థానిక సంస్థలో రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించినట్లు, ఈ బిల్లును శాసనసభలో ఆమోదముద్ర వేయించడంలో బిసిహక్కుల సాధన సమితిది ప్రధాన పాత్ర అన్నారు. బిసిల న్యాయమైన హక్కులను సాధించి పెట్టడమే ఇనుగుర్తి చుక్కమ్మకిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, ఇనుగుర్తి వెంకటరమణచారి, చిలకరాజు శ్రీను, నాగచారి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నేటి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు, ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు 26న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గ్రామాల్లో, మునిసిపాలిటిల్లో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఆర్ఎస్‌పి కాల్వల్లో సాగునీరు రాకపోవడంతో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు ఎండిపోయాయని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## మహిళరైతు గ్రూప్‌కు సబ్సిడీపై వ్యవసాయ డ్రోన్



**ప్రజాపక్షం/మునగాల:** ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు, అంతకంటే ఎక్కువ మహిళ రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి బ్యాంకు నుండి లోన్ తీసుకోవడం ద్వారా ఐదు లక్షల సబ్సిడీతో డ్రోన్ పరికరాన్ని పొందవచ్చిన కోదాడ వ్యవసాయ సంచాలకుడు యల్లయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా మునగాల మండలానికి వ్యవసాయంలో ఉపయోగించే ఒక డ్రోన్ పరికరాన్ని ఐదు లక్షల సబ్సీడీతో మహిళ గ్రూపు రైతులకు అందించడానికి అనుమతి వచ్చినట్లు, ఈ గ్రూపులో మహిళ కచ్చితంగా డిగ్రీ పూర్తై ఉండాలి, కావాల్సిన మహిళ రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మహిళ రైతులకు ట్రాక్టర్‌తో నడిచే పొలంలో బేదేలు, గట్లు చేసే యంత్రం లక్షా 20వేల సబ్సీడీ కలదని, ఈ రోజు పవర్స్ స్ప్రేయర్స్‌లకు ఆరు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణాధికారులు రమ్య, భవాని, రేష్మా, నాగు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మరోసారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ బిసి సంఘం రాష్ట్ర నాయకులు ఈదుల కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో బిసి సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్‌జోడో యాత్ర ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి బిసి రిజర్వేషన్ బిల్లును 42శాతం అసెంబ్లీలో ఆమోదముద్ర వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు బిసిలను కేవలం ఓటు బ్యాంకింగ్‌గానే వాడుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేశారని అన్నారు. ఈ దేశంలో మోజార్టీ ప్రజలుగా ఉన్న బిసిలను గుర్తించి ఎళ్లవేళలా అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఈ సమావేశంలో రామినేని శ్రీనివాసరావు, శ్రీనివాస్‌ముదిరాజ్, మట్టపల్లి శ్రీనివాసగౌడ్, చిమట శ్రీనివాస్, మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరనిలోటు

**ప్రజాపక్షం/కోదాడ:** పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ రామకృష్ణారెడ్డి మృతి కోదాడ ప్రజలకు తీరని లోటు అని పబ్లిక్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు అన్నారు. మంగళవారం పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, ప్రముఖ వైద్యుడు రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి అప్పుడున్న సదుపాయలతో వైద్య వృతిని డబ్బుతో కాకుండా నామమాత్రపు ఫీజులతో ఎంతోమంది పేదలకు సేవాగుణంతో వైద్యసేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వేనేపల్లి సత్యనారాయణ, కారుమంచి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**ప్రజాపక్షం/డిండి:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ టిఎస్ 06ఈఎఫ్ 2745, ట్రాలీ ఏపి 22ఏఈ8488ను మంగళవారం ఉదయం పట్టుకొని సీజ్ చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. డ్రైవర్ గజ్జె కురుమూర్తి తండ్రి జంగయ్య, ఉప్పునూతల మండలం కంసానిపల్లికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన హరికృష్ణ

**ప్రజాపక్షం/దేవరకొండ;** యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్‌భాను చిబ్‌ను ఢిల్లీలో మంగళవారం దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ కలిశారు. ఈ సందర్భంగా శాలువా, బొకేతో ఆయనను సన్మానించారు. కిన్నెర హరికృష్ణతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో యువజన కాంగ్రెస్ బలోపేతం చేయడానికి సరైన సమయం అని అందుకోసం నిరంతరం యువతను మేల్కొలిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాంగ్రె స్ నాయకులు క్యాడర్‌ను సన్నద్ధం చేయాలని సూచించారు.



## యువత మాదకద్రవ్యాలకు, బెట్టింగ్‌లకు దూరం



**ప్రజాపక్షం/గుండాల:** యువత మాదక ద్రవ్యాలకు, బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామ చంద్రయ్య యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నేటి యువత ఈజీమని కోసం బెట్టింగ్‌లపై దృష్టి సారిస్తూ వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బెట్టింగ్ ఒక వ్యసనంగా మారి వారి ప్రాణాలతో పాటు వారి కుటుంబాలను కూడా రోడ్డున పడేస్తున్నాయని అన్నారు. మరోపక్క మాదక ద్రవ్యాలు, మద్యానికి బానిసలై జీవితాలను కోల్పోతున్నారని యువత మేల్కొని బెట్టింగ్‌లకు, మాదక ద్రవ్యాలు, మద్యానికి బానిసలు కాకుండా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన బెట్టింగ్ యాప్ ప్రమేషన్లతో ఎంతో మంది యువత తమ ప్రాణాలను కొల్పోయారని తక్షణమే బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేస్తున్న వారిపై పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



**ప్రజా పక్షం/హాలియా:** జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి యం.పవన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచి ఈనెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలోని గయలో జరగబోయే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్‌కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం,పిఈటి ఆవుల చంద్రశేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు.జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ఆటలో రాణించి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఎకరానికి 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నీటి ఎద్దడి కారణంగా మండలంలో సుమారు 2000 ఎకరాలు వరి పంట ఎండిపోయిందని ఎకరాకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో అన్ని గ్రామాలు సర్వే చేసి మంగళవారం నార్కట్ పల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో వెంకటేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా గ్రామాలలో రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని అన్నారు. పెన్షన్లు రూ.2వేలు నుంచి 4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు. అదేవిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఉందని తెలిపారు. సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, సోమనబోయిన సైదులు, బుల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం,భగవంత రెడ్డి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు అందించాలన్నారు. రైతులకు రైతు భరోసా అందించడంతోపాటు రుణమాఫీ చేయాలని, ధాన్యంకు గిట్టుబాటు ధర రూ.2800 కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, సైదులు, మల్లయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో విస్తరించనున్న మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బంజారాలు పదిశాతం ఉన్నారని, ఒక్క శాతం కూడా లేని గిరిజనుల్లోని ఇతర కులాల వారికి అవకాశం కల్పించి పది శాతం ఉన్న బంజారాలను విస్మరించడం తగదన్నారు. ప్రభుత్వం బంజారాలకు మంత్రిమండలిలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. మాన్యనాయక్, మాతృనాయక్, సీతారాంనాయక్, నానినాయక్, ఉషా, లాలునాయక్, బాలునాయక్, మక్లానాయక్, సైదానాయక్, జామ్లానాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.



## రైతును పరామర్శించిన అంజయ్యనాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలంలోని మంగలోని బావి గ్రామానికి చెందిన రైతు ఉడుత వెంకటయ్య ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో దేవరకొండలోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం గాయాలపాలై చికిత్స పొందుతున్న ఉడుత వెంకటయ్యను తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్యనాయక్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. డా. కృష్ణను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, రమావత్ మల్లేష్, ఉడుత పెద్ద పెద్దయ్య, ఉడుత వెంకటయ్య, వెంకటేశ్వర్లు, బక్కయ్య తదితరులు ఉన్నారు.

## 26న చలో కలెక్టరేట్




**ప్రజాపక్షం/మునగాల:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయాలని, నేడు 26న సిపిఎం పోరుబాటలో బాగంగా చలో కలెక్టరేట్ ముందు ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, బోళ్ల కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, వీరబోయిన వెంకన్న, ఎర్రవెల్లి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎంఏఎం పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జానకి రాములు మంగళవారం ఒక ప్రకటనలో మండల మహిళా రైతులను కోరారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు ఫారంను, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్, పాస్ ఫోటోలు జతపరిచి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు. పట్టాదారు పుస్తకం మహిళా రైతు పేరుమీద ఉండాలని అన్నారు. ట్రాక్టర్‌కు సంబంధిత పనిముట్లు మాత్రమే రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాటరీ, చేతిపంపు, స్ప్రేయర్, కవర్ న్యాప్, స్టాక్ స్ప్రేయర్, రోటవేటర్, డిస్క్ హరో, కల్టివేటర్, ఎంబి నాగలి, కేజ్ వీల్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మార్చి 26 వరకు దరఖాస్తు తీసుకుంటామని అన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. అడ్డగూడూరు మండలం చిన్నపడిశాల గ్రామానికి చెందిన అంబటి సైదులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయనతో పాటు చదువుకున్న 2004 బ్యాచ్ స్నేహితులు రూ.75 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. పూజారి గణేష్, పోలోజు సత్యనారాయణ, శాఖాపురం రమాదేవి, అంబటి ఆంజనేయులు, అంబటి రమేష్, మునుకుంట్ల నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి జెపి నడ్డాను కలిసిన బూర నర్సయ్య గౌడ్

**ప్రజాపక్షం/భువనగిరి :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డాను మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మార్యాద పూర్వకంగా కలిశారు. బీబీనగర్ ఎయిమ్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు కాకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న నష్టాన్ని వివరించారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కోరారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను మున్సిపల్ నుండి ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పంగా శివలింగం, ఈరపాక నర్సింహ, ఇటుకల దేవేందర్, నాగరం శంకర్, డాకురి ప్రకాష్, కర్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందజేత

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలపై కాకుండా కాలువను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** బసవపురం ప్రాజెక్టు ద్వారా వివిధ గ్రామాలకు నీరు వెళతున్న క్రమంలో పంట పొలాలపై నీళ్లు వెళుతున్నాయని అలా కాకుండా కాల్వ ద్వారా వెళ్లేలా చూడాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల శాఖ అధ్యక్షులు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నీటితో నిండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన లేకుండా చేతికొచ్చిన వరి పంటపై నీళ్లు ప్రవహిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ఏలాంటి చర్య తీసుకోవడం లేదన్నారు. నీళ్లను వరి పొలాలపై కాకుండా కాలువ ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ఉన్న చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్న ఎమ్మెల్యే నిద్ర లేచి ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి త్వరగా చర్యలు తీసుకొని రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు. నీళ్లను గొలుసుకట్టు విధానంతో చెరువులన్నీ నింపాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్తపురం బలరామ్, కాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, తోటకూరి అశోక్, భువనగిరి సిద్దు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడానికే కొత్త నినాదాలు

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ కొత్త వినాదాలు తెరపైకి తీసుకొస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన ఇటిక్యాల మండలంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్॥ బి.ఆర్ అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు జై భీమ్ నినాదంతో దళితులను మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. కాకా కలేల్కర్ కమిషన్ ను అవమానించి, వ్యతిరేకించిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ సంస్థతో చేతులు కలిపి బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్. నేడు జై సంవిధాన్ నినాదం పేరుతో మరోసారి బీసీలను మోసం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని రాయకుండా అడుగడుగునా అడ్డుపడిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాజీవ్ యువ వికాసంను తీసుకొచ్చిందన్నారు. ప్రజలను ఆకర్షించడానికి మాత్రమే సంక్షేమ పథకాలను పదే పదే గుర్తు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్, రాజు, బాబు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ముదిరాజ్‌లకు కేటాయించాలి

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిని రాష్ట్రంలో బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు తవిటి సైదులు అన్నా రు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మా ట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న సమస్యల మీద పట్టు ఉన్న ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని, ఏదైనా కారణం చేత రాష్ట్ర అధ్యక్ష పదవిని ఇవ్వని పక్షంలో రాజేందర్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానం ముది రాజ్ వర్గానికి చెం దిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవిని కేటాయించాలన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కుటుంబాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** 317 జీవో తీసుకొచ్చిన ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులు మార్పు చేసి బదిలీలు చేయడం వలన పంచాయితీ కార్యదర్శులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికంగా మానవపాడు చెందిన పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు దూర ప్రాంతమైన నిజామాబాద్ సమీపంలో విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటూ అకస్మాత్తుగా సోమవారం గుండె మరణంతో ఒక కుటుం బం వీధి పాలైందని పంచాయితీ కార్యదర్శి లా ప్రెసిడెంట్ మహేష్ శంకర్ ఆవేదన వ్యక్తపరిచారు. వెంటనే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండు చేశారు. అనేక ఒత్తిళ్ల కారణంగా పంచాయితీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఉన్నత అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి 317 జీవో ను ఎత్తివేయాలని వారు కోరారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పుతో ఉండాలని వారు కోరారు.

## మల్లాపూర్‌లో సిపిఐ గ్రామశాఖ సమావేశం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలంలో మల్లాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బులు శ్రీధర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ పాల్గొన్నారు. నూతన గ్రామ శాఖ కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శిగా బద్రి సత్యనారాయణ సహాయ కార్యదర్శిగా నిమ్మల నాగరాజు, ఒగ్గు కొమురయ్య, కార్యవర్గ సభ్యులు గోపి సాయిలు, గోపి లక్ష్మి నారాయణ, కర్ర శ్రీశైలం, జీడిమెట్టి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కోర్టు విధులను బహిష్కరించి నిరసన

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ కోర్టులో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయవాది ఇజ్రాయిల్ ను దారుణంగా హత్య చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ యాక్ట్‌ను తీసుకువచ్చి న్యాయవాదులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, షోకత్ అలి, ముస్తక్ అహ్మద్, సురేష్, రియజ్, ఉమామహేశ్వర్, రమేష్, సురేష్, శ్రీనివాస్, అశోక్, రవి, కృష్ణ, కిషన్, జగదీశ్వర్, గణేష్, సాయి, వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.

## ఇండస్థలాలు పంపిణీ చేయాలి



**ప్రజాపక్షం/నిడమనూరు :** మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాల పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి మంగళవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు భూములు కొనుగోలు చేయడం జరిగిందని మరికొన్ని గ్రామాలలో లబ్ధిదారుల భాగస్వామ్యంతో భూములు కొనడం జరిగిందని అట్టి భూములను అర్హులైన పేదలందరికీ అందజేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, మలికంటి చంద్రశేఖర్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, నల్లబోతు సోమయ్య,వెంపటి మహేష్, నాగరాజు,కొండేటి సైదయ్య తదితరులు పాల్గొన్నారు..

## ముస్తాబైన సీతారామాంజనేయ స్వామి దేవాలయం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లక్కినేనిగూడెంలో శ్రీరామనవమి రోజున అంగరంగ వైభవంగా నిర్వహించే సీతారామ కళ్యాణ వేడుకలకు శ్రీ సీతారమాంజనేయ స్వామి దేవాలయం అన్ని హంగులతో ముస్తాబు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదిరెడ్డి తెలిపారు. దేవాలయ నిర్మాణ దాత బొక్క భీమ్‌రెడ్డి మంజుల సహకారంతో దేవాలయంలో రంగులు ప్రహరి చుట్టు దేవతా చిత్రాలు భక్తులను ఆకర్శించే విధంగా వివిధ కళారూపాలతో బొమ్మలు వేయడం జరిగిందన్నారు.

## ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** స్వాతంత్ర సమరయోధుడు,మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మాభిక్షం వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఏపల్లి సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయరాములు గౌడ్ కోరారు.బుధవారం దేవరకొండ లోని పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరగనున్న వర్ధంతి కార్యక్రమానికి గీత వృత్తి కార్మికులు,సిపిఐ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భద్రాద్రికి కొత్త శోభ

-టెంపుల్ సిటీగా రామాలయం
-భూసేకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
-మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో రూ. 34 కోట్లు విడుదల
-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాముడు నడయాడిన, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయానికి నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామ నవమి సీతారామ కళ్యాణ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామాలయాన్ని అభివృద్ధి చేసి టెంపుల్ సిటీగా మార్చేందుకు పూనుకుంది. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న భూసేకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ జరిపేలా చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం భూసేకరణకు సంబంధించి రూ. 34 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. దీనితో శ్రీరామ నవమికి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి. ఇటీవల ఆలయ ఈవో, పండితులు ముఖ్యమంత్రిని కలిసి భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి వివరించారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ అడ్డంకిగా మారిందని మంత్రి తుమ్మల సిఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాచల ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని టెంపుల్ సిటీగా భక్తులతో మరింత శోభిల్లుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూసేకరణకు కావాల్సిన నిధులను విడుదల చేశారు. అడిగిందే తడవుగా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం నూతన శోభను సంతరించుకోనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు, సూచనల ప్రకారం అభివృద్ధి పనులు ప్రారంభించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. భూసేకరణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇండ్లు, షిఫ్టింగ్ చేయాలన్నారు. శ్రీరామ నవమి వేడుకల అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. భద్రాద్రి ఆలయాన్ని టెంపుల్ సిటీగా మార్చాలన్న రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.

# పలుగు, పార పట్టిన కలెక్టర్

- కూలీగా మారిన కలెక్టర్
- ఉపాధి పనులను వందరోజులు పూర్తి చేసుకోవాలి
- రైతులు ఫారంఫాండ్‌లు ఏర్పాటు చేసుకోండి






**ప్రజాపక్షం/భద్రాచలం :** పరిపాలన చేయడమే కాదూ.... పలుగు పార పట్టడం కూడా ఆయనకు తెలుసు. కూలీలతో కలిసి సుమారు 45 నిమిషాల పాటు కూలీగా మారాయి, ఆయనే ఐఎస్ఎస్ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. చలిమర గదులు, ఖరీదైన ఏసి వాహనాల్లో తిరగడమే కాదు మండుటెండలో సైతం లెక్కచేయకుండా మంగళవారం మండల పరిధిలోని బోడు గ్రామపంచాయితీలో ఉపాధి పనుల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో కూలీలను ప్రోత్సహించేందుకు జిల్లా ఆయన కూలీగా మారిపోయారు. దీంతో పని ప్రదేశంలో ఉన్న వారంతా కలెక్టర్‌తో పాటు ఉత్సాహంగా నడుంవంచ్చారు. అనంతరం ప్రక్కనే ఉన్న రహదారి పనులను పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ కుటుంబం 100 రోజుల ఉపాధి పని దినాలు సద్వినియోగం చేసుకోవాలని, వేసివ అధికంగా ఉన్నందున ఉదయాన్నే పనులు మొదలుపెట్టాలన్నారు. నీటి యద్దడిని నివారించేందుకు రైతులు ఫఆరం ఫాండ్‌లు నిర్మాణాలు చేపట్టాలని, ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులు సాగుచేస్తున్న 6 ఎకరాల మునగ సాగును పరిశీలించారు. ఎర్రాయిగూడెంలో గ్రామపంచాయితీలో నిర్మించిన పశువుల షెడ్లను పరిశీలించిన ఆయన సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొనేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని, పని ప్రదేశంలో సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎంపిడిఓ జి రవీంధర్, గాంధీ, ఏఓ అన్నపూర్ణ, ఏపిఓ శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, టిఏ ఈశ్వరి, ఎఫ్ఏలు, కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊపందుకున్న శ్రీరామనవమి పనులు

- స్వాగత ద్వారాలు ఏర్పాటు
- 30 నుండి తిరు కళ్యాణ మహోత్సవాలు
- 6న శ్రీరామ నవమి, 7న పట్టాభిషేకం
- భక్తుల కోసం సకల సదుపాయాలు






**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ ఆయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల శ్రీసీతారామ చంద్ర స్వామివారి శ్రీరామ నవమి పనులు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే పట్టణంలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌తో పాటు కూనవరం రోడ్, చర్లరోడ్, కరకట్ట రోడ్‌లలో ఈ ద్వారాలు భక్తులను ఆహ్వానించనున్నాయి. నవమి పనుల్లో భాగంగా సుమారు రూ.1 కోటి అంచనాలతో పలు రకాల పనులు కొనసాగుతున్నాయి.

**30నుండి తిరు కళ్యాణ మహోత్సవాలు...**

శ్రీరామ నవమిని పురస్కరించుకుని భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో వసంత పక్ష తిరుకళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. విశ్వావసు నామ సం. ఉగాది రోజున ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం ఉగాదిపచ్చడి పంపిణీ చేసి పంచాంగ శ్రవణం వినిపిస్తారు. ఆ తర్వాత వరుసగా సార్వభౌమసేవ, గరుధ్వజ పతన లేఖనం, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం, హనుమాన్ సేవ, గరుడ వాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు.

**6న రాములల పెళ్లి...**

ఏప్రిల్ 6 తేది నుండి మిథిలా స్టేడియంలో రాములవారికి కన్నులపండువగా శ్రీ సీతారాముల పెళ్లి వేడుకను నిర్వహిస్తారు. ఉదయం 10.30 గం.లకు సాంప్రదాయబద్దంగా మొదలయ్యే రాములవారి పెళ్లి 12.30 గం.లకు ముగిస్తుంది. ఈ సందర్భంగా శ్రీరామ పనర్వసు దీక్షలను ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలంలో జరిగే అతి పెద్ద ఉత్సవం కావడంతో భక్తుల రాక, వేసవిని దృష్టిలో పెట్టుకుని సకల సదుపాయాలు కల్పించాలని ఇప్పటికే మంత్రి పొంగులేటితో పాటు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి జరుగుతోంది..

- సంఘాలకు అతీతంగా అర్హులైన వారికి న్యాయం చేస్తాం
- సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు రాష్ట్ర పెద్దలను కలుద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాచలం :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరీకి స్థానిక ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ఇండ్ల స్థాలాలను మంజూరీ చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేనికి జర్నలిస్టుల ఇబ్బందులు ఏంటో తెలుసని, గతంలో ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడు కూడా ఇండ్ల స్థలాలు కేటాయించారని చెప్పారు. సంఘాలతు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చూస్తామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్య ఉంటే ప్రతినిధి బృంధంగా కూనంనేని నేతృత్వంలో రాష్ట్ర పెద్దలను కలిసి పరిష్కరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, గెద్దాడి నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్, పి సత్యానారాయణ, దుర్గ, సియాద్రి నాగేశ్వరరావు, అజీజ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు సంతకు భలే డిమాండ్

-రూ.30.30 లక్షలు





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పిండిప్రోలు సంతకు ఎన్నడు లేనంత డిమాండ్ పలికింది. వేలం పాటలో 90 మంది రూ. 50వేల చొప్పున డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారంటే పిండిప్రోలు సంతకు ఎంత గిరాకి ఉందో అవగతమవుతుంది. తిరుమలాయపాలెం మండలం వారంతపు సంతలో క్రయ, విక్రయాలు బాగా జరుగుతాయని పేరుంది. మాజీ సర్పంచ్ కీర్తిశేషులు రాయల నాగేశ్వరరావు 30 ఏళ్ల క్రితం పిండిప్రోలు సంతను ప్రారంభించారు. అది దిన దినప్రవర్ధమానమై ఇప్పుడుజిల్లాలోనే ఒక ప్రముఖ సంతగా పేరొందింది. ప్రతి శనివారం సంతలో కూరగాయలు, నిత్యావసర వస్తువుల మొదలు పశువులు, జీవాల అమ్మకం సాగుతుంది. 2023లో రూ. 21 లక్షలు పలికిన సంత గతేడాది అధికారులు కుమ్మకై సంత వేలాన్ని కేవలం రూ. 14 లక్షలకు తీసుకువచ్చారు. ఈ ఏడాది పంచాయతీ కార్యదర్శి రాము, ఎంపిడివో సిలార్ సాహెబ్ నేతృత్వంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బహిరంగ వేలంలో 90 మంది పాల్గొనగా వరంగల్ జిల్లా నర్సంపేట నగరానికి చెందిన అప్పాల సుదర్శన్ రూ. 30.30 లక్షలకు సంతను కైవసం చేసుకున్నారు. ప్రశాంతంగా బహిరంగ వేలం నిర్వహించారు.

# సిపిఐ 51వ డివిజన్ కార్యదర్శిగా జాలా



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ 51వ డివిజన్ కార్యదర్శిగా జాలా నర్సింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సిపిఐ మహాసభలో ఆయన ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో డివిజన్‌లోని సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ నగర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన నర్సింహారావును పలువురు అభినందించారు.

# సిపిఐ 58వ డివిజన్ కార్యదర్శిగా బోడ రమేష్



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ 58వ డివిజన్ కార్యదర్శిగా బోడ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శిగా రమేష్‌ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా భూక్యా రామకృష్ణ తో పాటు 11 మందితో 58వ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డివిజన్ సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు చేపడతామన్నారు.